

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
09 ఆగస్టు 2025 పేజీలు : 08 శనివారం



- మంత్రి నారాయణ
- అల్లిపురం డంపింగ్ యార్డును అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి
- గత ప్రభుత్వం 85 లక్షల చెత్తను వారసత్వ సంపదగా ఉంచి పోయింది
- అక్టోబర్ 2, 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను చెత్త విముక్త గ్రీన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే చర్యలు చేపడతాం

## డంపింగ్ యార్డు లేని రాష్ట్రంగా..

# ఏపీని తీర్చిదిద్దుతాం

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

రానున్న మూడు సంవత్సరాల వ్యవధిలో దేశంలో ఎక్కడా లేనివిధంగా డంపింగ్‌యార్డ్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అల్లిపురం తొమ్మిదో డివిజన్లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం అక్టోబర్ 2-2024న స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ సంవత్సరం అక్టోబర్ 2, 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను చెత్త విముక్త గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 85 లక్షల చెత్తను వారసత్వ సంపదగా ఉంచి పోయిందన్నారు. ఇప్పటి వరకు 65 లక్షల టన్నుల చెత్తను తొలగించడం జరిగిందన్నారు. రోజుకు 26 వేలు టన్నుల చెత్తను చేయడం జరుగుతుందని, దానిని 4 రోజుకి 30 వేల టన్నుల చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టినట్లయితే లక్ష్యాలను చేరుకోవడం జరుగుతుందన్నారు. మూడు ప్రదేశాలలో డంపింగ్ యార్డ్‌లు ఉన్నాయన్నారు అల్లిపురం, దొంతాలి వద్ద రెండు చెత్త డంపింగ్‌యార్డ్‌లు ఉన్నాయన్నారు. సెప్టెంబర్ నాటికల్లా డంపింగ్ యార్డుల లో చెత్తను నివారించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుంటూరు



-మిగతా 2లో



## అవన్నీ చిల్లర విమర్శలు నేను పట్టించుకోను

### మంత్రి నారాయణ వెల్లడి

నెల్లూరు క్రైం/అర్బన్, మేజర్‌న్యూస్ :

వీఆర్ హైస్కూల్‌పై ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి మంత్రి నారాయణ ఘాటుగా స్పందించారు. వైసీపీవి అర్థంలేని ఆరోపణలంటూ మండిపడ్డారు. పనీపాట లేక పనికిమాలిన విమర్శలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాపై మాట్లాడేందుకు ఏమీ లేకపోవడంతో వీఆర్సీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చదివిన వీఆర్సీని

-మిగతా 2లో

పోషన్ 2.0 లబ్ధిదారుల గుర్తింపు కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను తెచ్చింది

# వాస్తవమేనా?



- లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్న
- సమాధానం ఇచ్చిన కేంద్ర సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్

లోపల పేజీలో

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారం పరమావధిగా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి ఆశయంగా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, దినదిన ప్రవర్ధమానంగా 19వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజల మానస పుత్రిక నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు మరియు సిబ్బందికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు
వర ప్రసాద్
పంచాయతీ కార్యదర్శి
సౌత్‌మోపూరు, నెల్లూరు రూరల్ మం.
చల్లా నరసయ్య
ఉప సర్పంచ్,
సౌత్‌మోపూరు, నెల్లూరు రూరల్ మం.

## శిథిలావస్థలో

# ఖాన్‌సాహెబ్‌పేట పాఠశాల



వివరాలు 2లో

- హెచ్చులూడుతున్న స్లాబు
- వరండాలోనే విద్యార్థుల చదువులు
- నిలిచిన అదనపు గదుల నిర్మాణం
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారం పరమావధిగా,
రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి ఆశయంగా,
అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా,
దినదిన ప్రవర్ధమానంగా 19వ వసంతంలోకి దూసుకెళ్ళుతున్న
ప్రజల మానస పుత్రిక నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యానికి,
పాత్రికేయులకు మరియు సిబ్బందికి మా హృదయ పూర్వక
శుభాకాంక్షలు
కె.కె. ప్రసాద్
పంచాయతీ కార్యదర్శి
ఎం.సునందమ్మ సర్పంచ్,
దొరువులపాళెం, ముత్తుకూరు మం.

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారం పరమావధిగా,
రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి ఆశయంగా,
అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా,
దినదిన ప్రవర్ధమానంగా
19వ వసంతంలోకి దూసుకెళ్ళుతున్న
ప్రజల మానస పుత్రిక
నేటి దిన పత్రిక సూర్య
యాజమాన్యానికి, పాత్రికేయులకు
మరియు సిబ్బందికి నా హృదయపూర్వక
శుభాకాంక్షలు
జి. చిరంజీవి
ఆమంచర్ల పంచాయతీ కార్యదర్శి
నెల్లూరు రూరల్ మండలం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

# శిథిలావస్థలో ఖాన్‌సాహెబ్‌పేట పాఠశాల

- హెచ్చులూడుతున్న స్లాబు
- వరండాలోనే విద్యార్థుల చదువులు
- నిలిచిన అదనపు గదుల నిర్మాణం
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు








**విద్యావ్యవస్థను పాలనలోకి వచ్చిన ప్రభుత్వాలు గాడిన పెడుతున్నామని చెబుతున్నారే తప్ప విద్యార్థుల అవస్థలు మాత్రం అలాగే పదిలంగా ఉంటున్నాయని చెప్పవచ్చు. ఓ పక్క హెచ్లూడుతున్న స్లాబు.. మరోపక్క వరండాలో జరుగుతున్న విద్య.. ఇంకొకపక్క అర్థంతరంగా నిలిచిన అదనపు గదుల నిర్మాణాన్ని చూస్తే విద్యార్థుల అవస్థలు ఎంత మాత్రం పరిగణలోకి తీసుకోవచ్చు అనేది చెప్పవచ్చు. ఈ అవస్థల బాధ మర్రిపాడు మండలంలోని డీసీపల్లి పంచాయతీ ఖాన్ సాహెబ్ పేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు భయాందోళనలో అనుభవిస్తున్నారు. *వివరాల్లోకి వెళితే..***

**మర్రిపాడు మేజర్‌న్యూస్ :**

మర్రిపాడు మండలంలోని డిసిపల్లి పంచాయతీ ఖాన్ సాహెబ్ పేట గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు 21 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అందుకు సంబంధించి ఇద్దరు ఉపాధ్యాయులు ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఆ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయోందోళన మధ్య చదువులు సాగిస్తున్నారు. పాఠశాల భవనం హెచ్చులూడి దర్శనమిస్తోంది. ఈ తరుణంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బయట ఆవరణంలోని వరండాలో చదువులు చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత వైసిపి ప్రభుత్వం లో పాఠశాలను నాడు నేడు పనులను చేసేందుకు నిధులు మంజూరు చేసినప్పటికీ పనులను చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ అదనపు గదుల నిర్మాణాన్ని, మరుగు దొడ్ల నిర్మాణాన్ని అర్ధాంతరంగా ఆపేశారు. అందుకు కారణం తగు బిల్లులు అందక పోవడమేనని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైన ప్పటికీ విద్యార్థులకు మాత్రం అవస్థలతోపాటు భయాందోళనలో విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి తప్పడం లేదు. దీంతోపాటుగా సంబంధిత విద్యాశాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైందని విద్యార్థులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోని నిలిచిపోయిన అదరపు గదులు నిర్మాణాలను తిరిగి ప్రారంభించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పోషన్ 2.0 లబ్ధిదారుల గుర్తింపు కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను తెచ్చింది వాస్తవమేనా ?



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పోషన్ 2.0 కింద లబ్ధిదారుల గుర్తింపు కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను అమలు చేస్తున్న విషయం వాస్తవమే నా.. అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. పోషన్ ట్రాకర్ యాప్‌లో ఆధార్ ఆధారిత ప్రామాణీకరణలో ఎదురవుతున్న ఇబ్బందులు, గ్రామీణ/గిరిజన ప్రాంతాలలో నెట్‌వర్క్ సమస్య వంటి అంశాలపై ఆరా తీశారు. యాప్ లో అప్‌లోడ్ చేస్తున్న పిల్లల ఫోటోల వల్ల పిల్లల గోప్యతపై వివరాలు కోరారు. అలాగే టేక్ హోమ్ రేషన్ అమలుపై పలు ప్రశ్నలు వేశారు. ప్రభుత్వం ఎఫ్ఆర్ఎస్ నిబంధన అమలును నిలిపివేయాలని/సమీక్షించాలని నిర్ణయించిందా.. అని వివరాలు ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రి త్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోషకాహార లోపం సవాళ్లను అధిగమించడానికి 15వ ఆర్థిక సంఘం సూచనలతో అంగన్‌వాడీ సేవలు, పోషణ్ అభియాన్ సేవలు పోషన్ 2.0 (మిషన్ పోషన్ 2.0) కింద విలీనం చేయబడ్డాయన్నారు. ఇందులో నమోదు చేసుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని చెప్పారు. ఈ మిషన్ కింద జాతీయ ఆహార భద్రతా చట్టం షెడ్యూల్-2లో ఉన్న పోషకాహార నిబంధనలకు అనుగుణంగా పోషకాహారం అందించబడుతుందని చెప్పారు. ఈ నిబంధనలు జనవరి 2023లో సవరించబ డ్డాయని, పాత నిబంధనలు ఎక్కువగా కేలరీల-నిర్దిష్టంగా ఉండేవని, అయితే, సవరించిన నిబం ధనలు నాణ్యమైన ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, సూక్ష్మపోషకాలను అందించేలా తీర్చి దిద్దినట్లు వివరించారు. ఇక ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ మాడ్యూల్‌ను మొదట ఆగస్టు 2024 నెలలో పైలట్‌గా అమలు చేయబడిందని, అనం తరం డిసెంబర్ 2024లో దేశం అంతటా ఐచ్ఛిక ప్రాతిపదికన అమలు చేశామన్నారు. అప్పటి నుండి, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సిబ్బందికి ఆధార్ డేటాబేస్‌తో ముఖ గుర్తింపును నిర్వహించడానికి శిక్షణ ఇచ్చామన్నారు. అనంతరం జూలై 1, 2025 నుండి ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను అమలులోకి తెచ్చామన్నారు. ఎఫ్ఆర్ఎస్ మాడ్యూల్ పోషన్ ట్రాకర్ అప్లికేషన్‌లో భాగంగా అభివృద్ధి చేయబడిందని, లబ్ధిదారుడి స్థితిగతు లను అంచనా వేసేందుకు ఈకేవైసీ కూడా నిర్వహిస్తారన్నారు. ఇది ఒకసారి మాత్రమే జరు గుతుందని చెప్పారు. నెలవారీ ప్రాతిపదికన టేక్-హోమ్ రేషన్ ప్రయోజనాలను పొందడా నికి, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మోడ్‌లో ఫేస్ మ్యాచింగ్ ను నిర్వహించవచ్చని, పదే పదే ఈకేవైసీ అవసరం లేదన్నారు. తక్కువ డిజిటల్ కనెక్టివిటీ ఉన్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని ఆఫ్‌లైన్ మోడ్ ఫీచర్‌ను అభివృద్ధి చేశామని, తక్కువ ఎండ్ వెర్షన్ ఫోన్‌లకు కూడా ఫేషియల్ రికగ్నిషన్ ఫీచర్ అమలు అవుతుందని సమాధా నం ఇచ్చారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బాల్ ఆధార్‌లో ఎటు వంటి బయోమెట్రిక్ డేటా ఉండదు కాబట్టి 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న పిల్లలకు, తల్లి/తండ్రి/సంరక్షకుల ఫేస్ రికగ్నిషన్ చేయ బడుతుందన్నారు. ఆగస్టు 5, 2025 నాటికి, టేక్ హోమ్ రేషన్ కోసం నమోదు చేసుకున్న 4.91 కోట్ల మంది అర్హతగల లబ్ధిదారులలో 3.69 కోట్ల మంది లబ్ధిదారుల ఫేస్ క్యాప్చరింగ్, ఈకేవైసీ పూర్తయినట్లు వివరించారు. పోషన్ 2.0 వ్యవస్థలో వివిధ డేటా రక్షణ భద్రతా చర్యలు పాటిస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. లబ్ధిదారుని డేటా రక్షణ ప్రోటోకాల్‌లకు లోబడి ఉంటుందని చెప్పారు. ముఖ ధృవీకరణకు సంబంధించిన అన్ని అభ్యర్థనలు, ప్రతిస్పందనలు తర్వాత ఎన్‌క్రిప్ట్ అయి ట్యాంపరింగ్ కాకుండా సురక్షితంగా ఉంటుందన్నారు. ఉపయోగించే డివైజ్‌లో ఎలాంటి చిత్రాలు లేదా డేటా శాశ్వతం గా నిల్వ చేయబడదని స్పష్టం చేశారు. లబ్ధిదారుల డేటా బహిరంగంగా అందుబాటులో ఉండ దని, కేవలం ధృవీకరణ కోసం అధికారిక సిబ్బం దికి అందుబాటులో ఉంటుందన్నారు. పోషన్ ట్రాకర్ అప్లికేషన్‌ను సాధారణంగా అంగన్‌వాడీ వర్కర్లు ఉపయోగిస్తారని, ఇతరులకు దీనితో ఎలాంటి ప్రమేయం ఉండదని వివరించారు.

## కపిర రేవతి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ నగర మహిళా అధ్యక్షురాలు కపిరా రేవతి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ రేవతి నివాసానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సానుభూతి తెలిపారు. రేవతి తల్లి లలితమ్మ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నమ్ముకున్న వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

### డంపింగ్‌యార్డ్ లేని రాష్ట్రంగా
## ఏపీని తీర్చిదిద్దుతాం



(మొదటి పేజీ తరువాయి)

విజయవాడ వంటి నగర ప్రదేశాలలో డంపింగ్ యార్డ్ లేవని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు రెండు మాత్రమే పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. కొత్తగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా టెండర్లు త్వరలో పిలవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, రెవెన్యూ డివిజన్ అధికారి అనూష, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కువ్వరపు నాగేశ్వరరావు, సుబ్బలక్ష్మి, శివతేజ, శ్రీహరి ప్రసాద్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అవన్నీ చిల్లర విమర్శలు..
## నేను పట్టించుకోను

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చేస్తుంటే కొందరు ఓర్వలేకపోతున్నారని వైసీపీ నేతలను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. పేద పిల్లలకు అన్ని సదుపాయాలతో ఉచితంగా విద్యనందించడమే తన లక్ష్యమన్నారు. అందులో భాగంగానే నారాయణ విద్యాసంస్థలకు చెందిన మెటీరియల్ సైతం ఇచ్చామని వ్యాఖ్యానించారు. వీఆర్సీ హైస్కూల్‌ను చూసిన తర్వాత మంత్రి నారా లోకేష్ మంగళగిరిలో ఓ స్కూల్ని ఆధునికరిస్తున్నారని స్పష్టం చేశారు. ఎవరెన్ని విమర్శలు చేసినా.. వీఆర్ హైస్కూల్ తరహాలో అన్ని స్కూళ్లను అభివృద్ధి చేస్తానన్నారు. ఇలాంటి చిల్లర విమర్శలు చేస్తే 11 స్థానాల నుంచి వైసీపీ జీరోకి పడిపోవడం ఖాయమని స్పష్టం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బోగోలు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో ఉన్న చెంచులక్ష్మిపురం, జక్కపల్లి గూడూరు, వడ్డీ పాలెం, ముంగమూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల, విద్యుత్ వైర్లపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు 33 కేవి లైన్‌లో ఇన్సులేటర్‌లు మార్చే కార్యక్రమం ఉన్నందున విద్యుత్ సరఫరా శనివారం ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉండదని, ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ జడరాయ ఒక ప్రకటనలో తెలిపారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యేకావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాలొన్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా కావలి గ్రామ దేవత కలుగోళ శంభావి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో జరుగుతున్న సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలను ఆయన తిలకించారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెంలోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ ఆస్థానపీఠంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వృద్ధాశ్రమానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వృద్ధాశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆస్థాన పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య స్వామిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఆస్థాన పీఠంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. రాజువారి చింతల పాలెంకు చెందిన చేజర్ల కోటిలింగం వెంకట శేషమ్మ దంపతుల కుమార్తె అపర్ణ నలుగు కార్యక్రమం రాజువారి చింతలపాలెంలోని వారి నివాసంలో జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. రాజువారి చింతలపాలెంకు చెందిన పంకు తాతయ్య కుమారుడు మణిదీప్ ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం వారి నివాసానికి చేరుకొని మణిదీప్‌ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కావలి రూరల్ మండలం రుద్రకోటలో భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభిశిల ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులతో గ్రామం చల్లగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితవాడపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తెల్లగుంట దళితవాడపై దాడి చేసిన ఘటనపై కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను శుక్రవారం పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రఘురామయ్య ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ.. తెల్లగుంట దళితవాడకు చెందిన బొందు వంశీ సిద్దనపాలెం గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవడం జరిగినదనీ.వీరు రక్షణ కల్పించాలని నెల్లూరు ఎస్పీ ని ఆశ్రయించడంతో ఇరు కుటుంబాల పెద్దలను పిలిచి బైండోవర్ చేసుకున్నప్పటికీ సిద్దన పాలేనికి చెందిన 40 మంది యాదవ యువకులు తెల్లగుంట దళితవాడకి చెందిన 7 కుటుంబాల వారిపై దాడి చేసి అడ్డుపడ్డ మహిళలను కూడా వదలకుండా తీవ్రంగా గాయపరచడం జరిగిందని అన్నారు. ఘటన జరిగి 6 రోజులు అవుతున్నప్పటికీ ఘటనలో పాల్గొన్న ముగ్గురి ద్విచక్ర వాహనాలను పట్టించినప్పటికీ దళితవాడపై దాడి చేసిన నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని అన్నారు. నిందితులపై అట్రా సిటీస్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువ లాయర్లు పచ్చ కిరణ్, గంప సుదీర్, ప్రసాద్, కావలి కెవిపిఎస్ నాయకులు కే.జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా : సర్వేపల్లి ఎమ్మెల్యే



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో గ్రామదేవతలైన గంగమ్మ,పోలేరమ్మ ఆలయాల అభివృద్ధికి అని విధాల కృషి చేస్తానని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. పొదలకూరు పట్టణంలోని గ్రామ శక్తి స్వరూపిణి శ్రీ గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవంలో భాగంగా మొదటి రోజైన శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కొలుపు మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. పొదలకూరులో గ్రామ దేవతలు ప్రసిద్ధిగాంచారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల విశ్వాసాలకు, నమ్మకాలకు ప్రతీకగా అమ్మవార్లు నిలిచి పొదలకూరును కాపాడుతున్నారని చెప్పారు. కరోనా సమయంలోను అలాగే ప్రజలకు ఎలాంటి చీడ, పీడ రోగాలు లేకుండా, రైతులందరూ పాడిపంటలతో సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండేదానికి వీరి కరుణాకటాక్షాలు గ్రామంపై సంవృద్ధిగా ఉన్నాయన్నారు. రెండు ఆలయాల అభివృద్ధికి తాను కృషి చేస్తానని చెప్పారు. భక్తులు ఎవరూ.. ఎలాంటి ఇబ్బందులు పడకుండా.. అన్ని సౌకర్యాలు కల్పించేలా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. రాష్ట్రంలో పాలన గాడిన పడిందని ప్రజలందరూ సుభిక్షంగాఉండాలన్నారు. కొలుపులో భాగంగా శుక్రవారం కుంకుమ పూజ, పుణ్యాహవాచనం ఆచారం తెలియజేయుట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ లాలి వెంకటేశ్వర్లు, సెక్రటరీ కుమార్, ట్రెజరర్ శ్రీధర్, సభ్యులు, పెద్ద గొల్ల మద్దిరిళ్ళ నరసింహులు భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## చుంచులూరులో ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్లు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో వెలసి వున్న శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి ఆలయంలో శుక్రవారం తిరునాళ్ల మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల హోమాలు, పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని గ్రామంలోని మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరించారు. అనంతరం పొంగళ్ల కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ హోమాలను వరలక్ష్మీ వ్రతాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలైన రాజుపాలెం, గంగపాలెం, పడమటినాయుడుపల్లి, కొత్తపల్లి గ్రామాల నుంచి భక్తులు విచ్చేశారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ తిరునాళ్లకి వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. శ్రావణ శుక్రవారం కావడంతో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వరలక్ష్మీ వ్రతం చేయడం జరిగింది.

## గిరిజన కాలనీలో అన్నదాన కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ వాసులు బూచి శ్రీనివాసులు వారి సతీమణి బూచి జయలక్ష్మి ద్వితీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కావలి పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలో పేదలకు సంయుక్త సేవ సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులైన బూచి మధుసూదన్ రావు, నాగరాజారావు వారి కుటుంబసభ్యులు గొబ్బిళ్ళ క్రిష్టయ్య, మేక మహేష్, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర పాల్గొని అక్కడ పేద గిరిజనులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం

▶ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక రంగనాయకులస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే శ్రీశ్రీనివాస కల్యాణోత్సవానికి నిర్వాహకుల అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. వేదపండితులచే స్వామివారి కల్యాణోత్సవం అనంతరం ఉట్టి మహోత్సవం, పట్టణ పురవీధుల్లో స్వామివార్ల గ్రామోత్సవం చేపట్టనున్నారు. కల్యాణోత్సవం సందర్భంగా పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ నుంచి మెయిన్బజార్ గుండా రంగనాయకులస్వామి ఆలయం వరకు తోరణాలు, జెండాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాగా కల్యాణోత్సవ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నాయకులతో కలిసి పరిశీలించారు. కల్యాణోత్సవానికి అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామినివారి కృపకు పాత్రులవ్వాలని ఆయన కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, విశ్వహిందూ పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మి వ్రతం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వెలసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం శ్రావణ మాసం 3వ శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటలకు శ్రీ అమ్మవారి అంత రాలయంలో పూలంగి సేవ నిర్వహించడం జరిగింది. పూలంగి సేవ, పల్లకీ సేవకు ఉభయ కర్తలుగా సత్యనారాయణ గుప్త – రమణ కుమారి నెల్లూరు వారు వ్యవహరించినారు. తదుపరి వరలక్ష్మి వ్రతం సందర్భంగా అనివెట్టి మండపం నందు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి లక్ష్మిదేవి అలంకారం చేసి సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించడమైనది. వరలక్ష్మి పూజా కార్యక్రమంను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సూరావజ్ఝుల రఘు రామమూర్తి, ఉప ప్రధాన అర్చకులు, వేదపండితులు, అర్చకులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. వరలక్ష్మి పూజ కార్యక్రమంకు చెక్కా సాయి సునీల్ అహాల్యా వ్యవహరించారు. పై కార్యక్రమంలో కోటంరెడ్డి సుజితమ్మ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం దేవస్థానంకు విచ్చేసిన భక్తులకు పసుపు కుంకుమ, జాకెట్టు, పండ్లు తాభూలంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించుకొని అనంతంర తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి శుక్రవారం భక్తుల విరాళాల ద్వారా దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం జరుగుచున్నది. ఈ శుక్ర వారం 5వేల మంది భక్తులకు అన్నదాన కార్య క్రమం చేయుట జరిగింది. అన్నదాన కార్యక్ర మంకు ఉభయకర్తలుగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యవహారించారు. ఇదేవిధంగా ప్రతి శుక్రవారం జరగు అన్నదాన కార్యక్రమమునకు భక్తులు విరాళములు ఇవ్వవలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి కోరారు. తదుపరి సాయంత్రం 6 గంటలకు వీణాకచ్చేరి, వేదపారాయణం 6.30గంటలకు సంధ్యామేళం, రాత్రి 7.30 గంటలకు కుంభ



హారతులు, 8 గంటలకు పల్లకీ సేవ కార్యక్రమములు జరిగినవి. పై కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనరు కోవూరు జనార్ధన్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# అపర కర్మ క్రతు భవనం ప్రారంభం : ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని పాత శివాలయం వద్ద నూతనంగా నిర్మించిన శివశంకర తీర్థం, అపర కర్మ క్రతు భవనాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అద్దె ఇళ్లలో ఉండే వ్యక్తులు చనిపోయినప్పుడు వారి మృతదేహాన్ని ఆ ఇంటి యజమాని ఆ ఇంటి వద్ద ఉంచడానికి లేకుండా చేసేవారని, వారికి సరైన ఒక వేదిక లేక పడుతున్న ఇబ్బందులు కూడా తాను గుర్తించి ఒక భవనాన్ని నిర్మిస్తానని ఎన్నికల ముందు హామీ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తాను తలచిన కార్యం శివుని ఆజ్ఞతో ఎంతో మంది దాతల సహకారంతో ఈరోజు ఒక పెద్ద భవనం ఏర్పడటం జరిగిందని తెలిపారు. మృతదేహాన్ని ఉంచుకోవడం, కర్మ క్రతువులు నిర్వహించుకోవడం వంటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన దాతలందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇలాంటి మంచి కార్యక్రమాలు ముున్ముందు మరెన్నో నిర్వహించి కావలి ప్రజలకు మేలు చేకూర్చాలని, ఇలాంటి కార్యక్రమాలకు తగిన సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. దాతలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు.

# వర్షాభార ప్రాంతాలను పరిశీలించిన టౌన్ కన్వీనర్ గుత్తా

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి నగర పంచాయితీలో పేజ్–2 మంగలి కట్ట కాలనీలో రాత్రి కురిసిన కొద్దిపాటి వర్షానికి కాలనీలో వరద నీరు చేరి స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న టౌన్ కన్వినర్ గుత్తా శ్రీనివాసులు స్థానిక నాయకులు 18 వార్డు ఇన్‌చార్జ్ దొడ్ల కోదండయ్య, ఇప్పగుంట సుధాకర్ రెడ్డి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించారు. కాలనీల్లో చిన్నపాటి వర్షమే వచ్చినా భారీగా నీటి మునిగి పోవడం, పునాదిస్థాయి దాటని ఇళ్ల నిర్మాణం, మౌళిక సదుపాయాల ఘటనా త్రాగునీరు డ్రైనేజీ, లోతట్టు ప్రాంతం,వీధీ దీపాలు సమస్యలు ఎక్కువగా కనిపించాయి.



**లబ్ధిదారులు, ప్రజా స్పందన :** వర్షాలు కురిస్తే పేజ్–2 మంగలి కట్ట కాలనీలు చెరువుల్లా మారి పోతున్నాయని, తమ ఇళ్ల చుట్టూ వరద నీరు నిండిపోతుండడంతో విషం సర్పాలు చేరుతున్నా యని చుట్టూ నీళ్లు ఉన్నా త్రాగేందుకు నీరు లేద ని తాగునీరు, డ్రైనేజ్, విద్యుత్, రహదారి, మురు గునీటి పారుదల సమస్యలు అధికంగా ఉన్నా యని బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయన్నది ప్రజల వాపోయారు.

**కన్వినర్, నేతలు స్పందన :** పేజ్ –2 మంగలి కట్ట కాలనీలను సందర్శించిన ఎమ్మెల్యేలు స్థాని కుల నుంచి సమస్యలను ఆలకించారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజ్, విద్యుత్ దీపాలు లోతట్టు ప్రాంతం సదుపాయాలపై కాలనీవాసులు ఆందో ళన వ్యక్తం చేశారు. వర్షకాలంలో పేజ్–2 మంగలి కట్ట కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పనపై అధికారులతో ప్రభుత్వం మౌళిక సదు పాయాలను మెరుగుపర్చేందుకు ఏమేం చర్యలు తీసుకుంటున్నదీ సమీక్షించారు. తక్షణం త్రాగు నీరు, పారిశుద్ధ్యం విద్యుత్ దీపాలు సమకూర్చేం దుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే, చైర్ పర్సన్ సుప్రజతో మాట్లాడి లోతట్టు ప్రాంతాలకు గ్రావెల్ లెవలింగ్ చేసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరి చే దిశగా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చా రు. ప్రజల్లో కన్వినర్ గుత్తా శ్రీనివాసులు నాయ కులకు స్పందించిన తీరుకు స్పందన లభించింది.

# భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు లోని శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవ స్థానంలో శుక్రవారం ఉదయం వరలక్ష్మీ వ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి వివిధ రకాల పూలతో పుష్పాలంకరణ చేసిన ఆలయ అర్చకులు. అమ్మవారి వరలక్ష్మీ వ్రతంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినారు. అనంతరం భక్తులు అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ వేడుకలు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

# భద్రకాళి అమ్మవారికి విశేష పూజలు




**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం తెల్లపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో వరలక్ష్మి వ్రతం సందర్బంగా ఉదయం శ్రీ భద్రకాళి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, అనేక రకాల పండ్ల రసాలతో పన్నీరు, పసుపు, కుంకుమలతో అనేక రకాల ఫలాలతో విశేషంగా అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ భద్రకాళీ అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు లక్ష్మీదేవిగా దర్శన భాగ్యంకల్పించారు. అనంతరం అమ్మవారికి విశేషంగా కుంకుమార్చన కార్యక్రమాలు, అష్టోత్తరపూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని కనులారా దర్శించుకున్నారు.

# ఉచిత విద్యుత్ సరఫరా పట్ల నేతన్నల హర్షం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నేతన్నులకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేసినందుకు ఏఎంసి మాజీ డైరెక్టర్ నీలం పెరుమాళ్ళు హర్షం వ్యక్తం చేశారు చేనేతలకు పవర్లూమ్ ఉన్నవారికి 500 యూనిట్లు మామూలు మగ్గం ఉన్నవారికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు పొందవచ్చునని ఆగస్టు మాసము నుండి అమలు చేస్తున్నందువలన చేనేతలతో కలిసి హర్షం వ్యక్తం చేశారు చెప్పిన మాటను అమలు చేసే ముఖ్యమంత్రిగా నేతన్నల సంక్షేమం కోరుకొని ఈ పథకాన్ని అమలుపరిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ బాబు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రత్యేక అలంకరణలో వింధ్యాపరమేశ్వరి అమ్మవారు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు వెలసియున్న శ్రీ వింధ్యాపరమేశ్వరి ఆలయంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. చుట్టూ పర్వత శ్రేణుల మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో అమ్మవారు విశిష్ట అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నడిమూరు యూత్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం అమ్మవారికి పూజలు నిర్వహిస్తు, వచ్చే భక్తులకు భారీ అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. శు క్రవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భజన భక్త బృందంతో మహిళలు ప్రత్యేక ఆకర్షణగ కోలాటం వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, నడిమూరు యూత్ పాల్గొన్నారు.

# రంగనాథస్వామి ఆలయ ఘాట్‌ను ఆధునికరిస్తాం

- గత ప్రభుత్వం ఆలయ ఘాట్ పనులు ఆపేసింది
- త్వరలోనే ఘాట్ పనులు చేపట్టి ఆధునికరిస్తాం..
- డిసెంబర్ కల్లా ఘాట్ ను సిద్ధం చేస్తాం..
- చక్కటి వాతావరణంలో బోటింగ్ ఏర్పాటు చేస్తాం..
- ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రానున్న మూడు నెలల కాలపరిధిలో 52 డివిజన్లోని పినాకిని పార్క్‌ని పొట్టే పాలెం వరకు అభివృద్ధి పరిచి 45, 46, 48, 49 డివిజన్ ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘాట్ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడరు.. కాంక్రీట్ వాల్ ఏర్పాటు పురోగతిలో ఉన్నదని. అదేవిధంగా పార్కులో బోట్ షికార్‌తోపాటు వాటర్ స్పోర్ట్స్‌ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయడానికి చర్య చేపట్టడం జరిగిందన్నారు. రంగనాయక స్వామి దేవస్థానంలో పూజారులు తెలిపిన విధంగా నీరు నిలబడకుండా ఉండే విధంగా ఐదు లక్షల రూపాయల లోపు పనులున్నాయి సోమవారం నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. పట్టణంలో డ్రైనేజీ, త్రాగునీటి పనులకు 165 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా రంగనాయకుల స్వామి గుడిలో అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఘాటు పనులను ఆపేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, ప్రెసెండెంట్ వెంకయ్య యాదవ్, కపిరా రేవతి, కపిరా శ్రీనివాసులు, నారా శ్రీనివాసులు, టిడిపి ముఖ్య నేతలు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రతం మహోత్సవంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి



## పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలోని దేవదాయ, ధర్మదాయ శాఖ కామాక్షి దేవి సమేత మనుమ సిద్దేశ్వర స్వామి ఆలయం నందు శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆలయ అర్చకులు గూడలి వెంకట నగేష్‌బాబు శర్మ పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. స్థానిక అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక పోలీస్ శాఖ బందోబస్తు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆలయాలకు కోట్లాది రూపాయల సంపద ఉందన్నారు. వచ్చే వడ్డీతో మాత్రమే మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు. సుమారు 120 కోట్ల రూపాయలు ఆస్థి ఆలయాలకు ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ముత్తుకూరులో కళ్యాణ మండపాన్ని నిర్మాణం చేస్తామన్నారు. కళ్యాణ మండపం ద్వారా వచ్చే ఆదాయాన్ని దేవస్థానం రాబడిలో జమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ప్రభుత్వ ఆలయాలకు ప్రత్యేకత ఉందన్నారు. త్వరలోనే నూతన పాలకమండలి ఏర్పాటవుతుందని వెల్లడించారు. అధికార పార్టీ నాయకులు మామిడాల శ్రీనివాసులను ఆలయాల పాలకమండలి చైర్మన్‌గా నియామకం అవుతారని ఎమ్మెల్యే ప్రకటించారు. గ్రామస్తులు ఐక్యమత్యంగా ఉంటూ ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు మునుకూరు రవికుమార్ రెడ్డి, పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనందయ్య, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు మంజూరుకు పంచాయతీ తీర్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** దొరువుల పాలెం గ్రామ పంచాయతీ మిట్టపాలెం గ్రామంలోని దళిత కుటుంబాలకుడొంక పోరంబోకు స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులు పంచాయతీ తీర్మానం కోరిన మేరకు స్థానిక గ్రామ సచివాలయంలో శుక్రవారం పంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. స్థానిక సర్పంచ్ సునందమ్మ ఈసమావేశానికి అధ్యక్షత వహించారు. ఈపూరు బిట్-1ఎ ఎల్‌పి నెంబర్ 453లో ఉన్న పోరంబోకు స్థలాన్ని ఇళ్ల స్థలాల కింద ఇచ్చేందుకు పంచాయతీ పాలకవర్గానికి ఎలాంటి పరిపాలనపరమైన అభ్యంతరాలు లేవని తెలియజేస్తూ పదిమంది వార్డు సభ్యులు ఆమోదం తెలిపినారు. ఇద్దరు వార్డు సభ్యులు మాత్రమే వ్యతిరేకించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కేకే ప్రసాద్ సమక్షంలో ఈ సమావేశం జరిగింది. దళిత కుటుంబాలకు ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇవ్వడం న్యాయంగా ఉంటుందని పంచాయతీ తెలిపింది. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సమావేశాన్ని జరిపినామని స్థానిక నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో సాగునీటి వినియోగదాల సంఘం అధ్యక్షుడు మునుకూరు మురళీధర్ రెడ్డి, నాయకులు విక్రం రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, రత్నయ్య, రామ్మోహన్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురప్ప స్వామికి వరలక్ష్మి వ్రత ప్రత్యేక పూజలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడుమూరు నందు వేంచేసియున్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మ అమ్మవారికి వరలక్ష్మి వ్రతంను పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. జి.గురవారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి అమ్మవార్లకు ఉదయాన్నే ప్రత్యేక అభిషేకములు జరిపించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించి కాయ కర్పూరం చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. కార్యక్రమాలను గురువారెడ్డి పర్యవేక్షించారు.

# తులసి రెడ్డికి అభినందనలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా నియమితులైన నర్సిరెడ్డి తులసి రెడ్డికి జిల్లా పీసీసీ సభ్యులు ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి క్రమశిక్షణాయత నిబద్ధత కలిగిన నేత మద్దూరు రాజగోపాల్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం కలిగించేందుకు తులసిరెడ్డి కృషి చేయగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమై పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కేసీ వేణుగోపాల్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండలంలో వైభవంగా వరలక్ష్మీవ్రతం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో వెలసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శ్రావణమాసం వరలక్ష్మి వ్రతం వైభవంగా జరిగిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించడం జరిగింది. శ్రీ అమ్మవారికి విశేషంగా పసుపు కొమ్ములతో అలంకారం, భక్తులచే సాముహిక కుంకుమార్చన వైభవోపేతంగా జరిగింది. శ్రీ అమ్మవారికి పూలంగిసేవ ఉభయ కర్తలుగా రాముడుపాలెం గ్రామ వాస్తవ్యులు తోటపల్లి శేషమ్మ, కుటుంబసభ్యులు వ్యవహరించారు. అన్నప్రసాదం దాతలు, పల్లకి సేవ ఉభయకర్తలుగా గంగపట్నం వాస్తవ్యులు పుటికం నాగేశ్వర రెడ్డి జ్ఞాపకార్థం ధర్మపత్ని సుజాతమ్మ, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. తేది.15.08.2025 4వ శుక్రవారం సందర్భంగా శ్రీ అమ్మవారికి చీరలతో ప్రత్యేక అలంకరణ జరుగును. కావున యావన్మంది భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించి తరించవలసినదిగా కోరుచున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి తాతా శ్రీనివాసరావు తెలియజేశారు.

# సాగరంలో త్రాగునీటి పనులను పరిశీలన

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం బెడుసుపల్లి పెన్నా పరివాహక ప్రాంతం నుంచి అనంతసాగరం గ్రామానికి త్రాగునీటి నీటి ఎద్దడి నివారించేందుకు ప్రత్యేకంగా పైపుల ద్వారా నీరును అందించేందుకు నిధులు మంజూరు చేశారు. శుక్రవారం ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పనులు జరుగుతున్న సొంపు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మెట్టుకూరు మనోజ్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చిన్నబ్బాయి పాల్గొన్నారు.

# ఆలయాల అధ్యాత్మికతకు అండగా మంత్రి ఆనం

- ఆత్మకూరులో వందలాది ఆలయాలకు నిధులు
- ఆనం సారధ్యంలో దూసుకెళుతున్న దేవాదాయశాఖ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆలయాల అధ్యాత్మికతకు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిలిచారని, ఆయన సారధ్యంలో దేవాదాయశాఖ దూసుకెళుతుందని, ఆయన తన శాఖలో నూరుశాతం విధులను విజయవంతంగా నిర్వహిస్తున్నారని సర్వత్రా కొనియాడుతున్నారు. తాజాగా ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో దాదాపు 100కుపైగా ఆలయాలకు ఐదులక్షల రూపాయలవంతున నిధులు మంజూరుచేయడంతోపాటు అర్చకులకు నెలకు 10వేల రూపాయలవంతున వేతనాలను పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఆనం మంత్రిత్వంతో ఆ శాఖ నిర్వహణలో అనేక మార్పులు, సంస్కరణలు, నూతన నిర్ణయాలతో పరిస్థితి పూర్తిగా మారింది. ప్రభుత్వమే దేవాలయాల పరిరక్షణను బాధ్యతగా తీసుకొంది. వైసిపి హయాంలో భ్రష్టుపట్టిన ఆలయాలను కూటమి సర్కార్ ప్రక్షాళనకు చర్యలు చేపట్టింది. భక్తుల మనోభావాలకు తోడుగా ధూపధీపనైవేద్యపథకం (డిడిఎన్‌ఎస్) తెచ్చారు. ఈపథకం పటిష్టంగా ఆలయాల నిర్వహణకు తోడ్పైంది. ఈపథకంద్వారా ఇప్పటివరకు 321ఆలయాలకు డిడిఎన్‌ఎస్ మంజూరు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 70నియోజకవర్గాల్లో ఈపథకం విస్తరించారు. గత పాలకులు హయాంలో నిర్లక్ష్యానికిగురైన నైవేద్యాలకు నోచుకోని ఎన్నో ఆలయాలకు ఆనం రామనారాయణరెడ్డి చొరవతో పురుజ్జీవనం పొందుతున్నాయి. సమాజహితానికి సంకేతంగా కామన్‌గుడ్‌ఫండ్ అమలులోకి తెచ్చారు. కేవలం భక్తుల అవపరాలకు మాత్రమే కాకుండా ఆలయాల అభివృద్ధి, మౌళికవసతులు అభివృద్ధికి కేంద్రబింధువుగా కామన్‌గుడ్‌ఫండ్ ఉపయోగపడుతుంది. 133సిజిఎఫ్ పనులకు 106.62కోట్ల రూపాయలు మంజూరు చేశారు. 76 నియోజకవర్గాలకు వర్తిస్తుంది. 21జిల్లాల్లో డిడిఎన్‌ఎస్ పథకం 25జిల్లాల్లో సిజిఎఫ్ పథకం ప్రయోజనకరంగా ఉంది. ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయశాఖామంత్రి పదవి చేపట్టినప్పటినుండి ఎన్నెన్నో మార్పులు తెచ్చారు. ఆలయాల అర్చకుల వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేయగా 2260 కుటుంబాలకు వేతనపెంపుతో లాభం చేకూరింది. డిడిఎన్‌ఎస్ పథకంద్వారా 50వేలలోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో పనిచేసే అర్చకులకు ఇచ్చే 5వేల రూపాయలను 10వేలకు పెంచారు. దాంతో 5202కుటుంబాలు లబ్ధిపొందుతున్నారు. ఆలయాల ఆగమ, మతపరమైన వ్యవహారాల్లో పూర్తిస్వతంత్రత కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆలయవారసత్వాన్ని కాపాడడం, పునరుద్ధరణకోపం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేశారు. ప్రతి ఆలయ ట్రస్ట్‌బోర్డులో ఒక బ్రాహ్మణుడు, ఒక నాయీబ్రాహ్మణుడు తప్పనిసరిగా చేర్చేలా ఇద్దరి సభ్యుల పెంపు నిబంధనలు రూపొందించారు. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణుల కనీసవేతనాన్ని 25వేల రూపాయలకు పెంచారు. వేదవిద్య అభ్యశించిన నిరుద్యోగులకు సంభావనానిధిగా నెలకు 3వేలరూపాయలు ఆర్థిక పసాయమందిస్తున్నారు. ఈ కార్యక్రమంద్వారా 600మంది లబ్ధిపొందుతున్నారు. ఉత్సవాలు, పండుగల సందర్భంగా భక్తులకు మరింతగా మెరుగైన సైకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. శాఖలోని అధికారులు, కార్యనిర్వహణాధికారులు పనితీరుమీద భక్తులనుండి ఫీడ్‌బ్యాక్ తీసుకునే విధంగా ఏవిఆర్‌ఎస్ వ్యవస్థను ప్రారంభించారు. ఇలా ఎన్నెన్నో నిర్ణయాలు, మార్పులు, సంస్కరణలు ఈ కూటమిప్రభుత్వ సమర్థపాలనకు ,బాధ్యతాయుతమైన సేవలకు బలమైన అడుగుగా ఆశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెబుతున్నారు. ఈనిర్ణయాలు ఆనం రామనారాయణరెడ్డి నిబద్ధతకు, సమర్థతకు నిదర్శనంగా జనాలు



అభిప్రాయపడుతున్నారు. వైసిపి విధ్వంపం నుండి అభివృద్ధి వికాసం వైపు కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. గత పాలనలో ఆలయాలపైదాడులు, పూజారులపై పలుచోట్ల దాడులు, హిందువులమనోభావాలను తుంగలో త్రొక్కడం, హుండీలదోపిడీ జరగ్గా ప్రసాదాల్లో బొద్దింకలు, చిడతలు, అంటూ పుకార్లు పుట్టిస్తున్నారని, నాడు దేవాలయాలకు వైసిపి రంగులు వేశారని, రథాలు తగులబెట్టడం,పవిత్రమైన తిరుమలలో అన్యమతస్థులకు పెద్దపీటవేయడం, గ్రామగ్రామాన మతమార్పిడీలు తదితర అంశాలు ఆలయసంస్కృతిని పూర్తిగా కలుషితం చేశాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కూటమి ప్రభుత్వం దేవాలయాలను కేవలం మతపరంగానేకాకుండా మన సంస్కృతీసాంప్రదాయాలకు అనుగుణంగా నిలిపేందుకు కృషి జరుగుతుంది. భవిష్యత్తు మరింత ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో దేవాదాయశాఖలో మార్పులు ఆనం రామనారాయణరెడ్డి కృషికి, చిత్తశుద్ధికి, ఆయన సమర్థతకు నిదర్శనాలని కూడా సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు.

## వరుడిని ఆశీర్వదించిన టిడిపినేత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని టి.ముసాపురం టిడిపి నాయకుడు నాదెళ్ళ చంద్రయ్యనాయుడు అన్నకుమారుడు దినేష్ వివాహం జరుగతుండగా గంధపునలుగు కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకుడు, నెల్లూరు కిమ్స్‌హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్ళూరు గిరినాయుడు పాల్గొని ఆశీర్వదించారు. వరుడికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయ కుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మివ్రత పూజా కార్యక్రమాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలో శుక్రవారం వరలక్ష్మివ్రతాలను అందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మహిళలు ప్రాతకాలం నుండే ఉపవాసాలుంటూ వ్రతాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ వ్యవస్థాపకచైర్మెన్, మాజీ జెడ్పిచైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పర్యవేక్షణలో అర్చకులు గౌతంస్వామి ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధికంగా పాల్గొనగా వరలక్ష్మివ్రతపూజా కార్యక్రమాలు నిర్వహించిన అత్యంత పవిత్రమైన వరలక్ష్మివ్రతం గురించి, ప్రాశస్త్యం గురించి గౌతమ్‌స్వామి వివరించారు. ఉదయంనుండి మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమం నిర్వహించగా వందలాదిగా మహిళలు వ్రతపూజల్లో పాల్గొన్నారు. అందరూ స్వామి, అమ్మవార్లను సందర్శించుకోని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యం, ఆశయం : ఎన్‌ఆర్‌ఐ బోయళ్ళ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యను ప్రోత్సహించాలని, విద్యతోనే యువతకు ఉజ్వలభవిష్యత్తు లభిస్తుందని, అందుకే తనవంతుగా ప్రోత్సహించడం లక్ష్యం, ఆశయంగా తానుకూడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అనంతసాగరం మండలం రేవూరుకు చెందిన ప్రవాసభారతీయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త బోయళ్ళ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి పాఠశాలలో చెర్లోయడవల్లి ఫౌండేషన్ చైర్మెన్ అల్లంపాటి వెంకటరాజేష్‌రెడ్డి విరాళంగా సమకూర్చిన వస్తువులు, ఉపకరణాలను ప్రత్యేక కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఫౌండేషన్ ఆహ్వానంమేరకు విచ్చేసిన జనార్ధన్‌రెడ్డికి గ్రామస్థులు, ఫౌండేషన్ చైర్మెన్ రాజేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా పూలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా పాఠశాల అవసరాలకోసం జనార్ధన్‌రెడ్డి అల్లంపాటి సమకూర్చిన ఒక కంప్యూటర్‌ను, ప్రింటర్‌ను పంపిణీశారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు, ఇతర విద్యామెటీరియల్‌ను కూడా జనార్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. గత 9సంవత్సరాలుగా యువసాఫ్ట్‌వేర్ ఇంజనీర్, చెర్లోయడవల్లి ఫౌండేషన్ చైర్మెన్ గ్రామాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారు. ఈదపా ఎన్‌ఆర్‌ఐ జనార్ధన్‌రెడ్డిచేతులమీదుగా వితరణతో ఈకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యను పొంది ఉజ్వలభవిష్యత్తు పొందాలని, అందుకే తనవంతుగా వారిని ప్రోత్సహిస్తుంటానని, రాజేష్ చేస్తున్న కృషి అమోఘమని పేర్కొన్నారు. నేటి సమాజంలో విద్యతోనే ఉన్నతశిఖరాలు చేరుకోగలరని, విద్యార్థులు ఈదశనుండే క్రమశిక్షణతో ఉత్తమ విద్య పొందాలని ఆయన సూచించారు. దాత, చెర్లోయడవల్లి ఫౌండేషన్ చైర్మెన్ వెంకటరాజేష్‌రెడ్డి ప్రసంగిస్తూ తాను ఇదే గ్రామానికి చెంది ఇదే పాఠశాలలో చదివిన అనంతరం ఉన్నత విద్యపొంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉంటూ ఈపాఠశాలను, స్వగ్రామాన్ని అభివృద్ధి చేయాలని, విద్యార్థులను ఆదుకోవాలన్న సంకల్పంతో ఫౌండేషన్ ఏర్పాటుచేశామన్నారు. గ్రామస్థులందరి సహకారంతో తనవంతుగా అభివృద్ధి కోసం కృషిచేస్తున్నానని, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులను ప్రోత్సహించేందుకు



క్రమం తప్పకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తమ కోర్కెమేరకు ప్రవాసభారతీయుడు జనార్ధన్‌రెడ్డిచేతులమీదుగా తాను తమ పాఠశాలకు విరాళంగా సమకూర్చిన కంప్యూటర్, ప్రింటర్, విద్యార్థులకు ఉపకరణాలను అందజేశామని రాజేష్ పేర్కొంటూ అతిథిగా హాజరైన జనార్ధన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా జనార్ధన్‌రెడ్డిని గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబీకులు అంబటి రాధాకృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వి.రమణయ్య, ఉపాధ్యాయుడు చేరెడ్డి నరేంద్రరెడ్డి, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా అలఘునాధుని గ్రామోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని తూర్పువీధిలో శ్రీదేవి, భూదేవిసమేత శ్రీ అలఘునాధస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా, కోలాహలంగా పుష్కరమహోత్సవ మహాకుంభాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, కోలాహలంగా 3రోజులపాటు నిర్వహించారు. మంగళవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు బుధవారం కొనసాగగా చివరిరోజు గురువారం స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని వేదమంత్రాలమధ్య వీనులవిందుగా నిర్వహించారు. నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు, తిరుపతి, తిరుమల ట్రస్ట్‌బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, నిత్యాన్నదాత కంచిపరమేశ్వరరెడ్డి-జయమ్మ దంపతులు కూడా పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయ ప్రాంగణం, కళ్యాణమండపం భక్తులతో క్రిక్కిరిసింది. అత్యధికంగా మహిళా భక్తులు పాల్గొన్నారు. గురువారం ఉదయం నుండి వివిద పూజలు, అభిషేకాలు తదితరాలను నిర్వహించారు. రాత్రి దేవేరుల గ్రామోత్సవం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో స్వామిఅమ్మవార్ల ఉత్సవాన్ని నిర్వహించారు. తీన్‌మార్‌వాయిద్యాలతో మహిళల కోలాటాల ప్రదర్శనలతో, బాణాసంచామోతలతో, భాజాభజంత్రీలతో ఈ ఉత్పవం కన్నులపండుగగా సాగింది. ఈ కార్యక్రమాలు శ్రీచండీ ఉపాసకులు, వాస్తు, జ్యోతిష, వైదిక ఆగమ పండితులు శ్రీ కంభలూరు మధుసూధనశర్మ, శ్రీ ఇనుపకుతిక నాగభూషణం, ఆలయ అర్చకస్వామి శ్రీ విశ్వనాథం శ్రీనివాసశర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయమిటీ ప్రతినిధులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, సి.సుధాకర్‌రెడ్డి, సోమవరపు యానాదిరెడ్డి,పెళ్ళూరు వెంకటేశ్వర్లు, పులిమి శైలజారెడ్డి, పట్టణ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రిజిస్టర్‌లో ప్రత్యేక ధర్మములుగా భూములు

## విరూపాక్ష స్వామి ఆలయ ధర్మకర్త దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విరూపాక్ష స్వామి ఆలయం ప్రత్యేక రిజిస్టర్ నందు కొన్ని భూములు ప్రత్యేక ధర్మములు భూములుగా ఉన్నాయని ఆలయ దర్మకర్త దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన **మేజర్‌న్యూస్**తో మాట్లాడారు. సర్వే నెంబర్ 460లో 0.60సెంట్లు భూమి ఆలయానికి వర్తిస్తుందని ఇతరులకు సంబంధం లేదని ఈ విషయంలో గట్టిగా పోరాటం చేస్తున్న ఘనతతమకు ఉందన్నారు. సర్వే నెంబర్లు 467, 468లో ఉన్నటువంటి 7.27ఎకరాల భూమికి ఆలయ అధికారులు కౌలు బహిరంగవేలం నిర్వహించి ఉన్నారని ఈ విషయం రికార్డు పరంగా ఉందన్నారు. ముఖ్యంగా సర్వే నెంబర్ 475లో ఉన్న భూమి ప్రత్యేక ధర్మములుగా ఉందని ధర్మకర్త ఈ సందర్భంగా తెలిపారు. ప్రత్యేక రిజిస్టర్‌లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం భూములు నుండి వస్తున్న వరుమానంను శుక్రవారం రాత్రిపూట సహస్ర నామార్చన, ప్రత్యేక మహా నైవేద్యంకు ఉపయోగిస్తున్నట్లు ధర్మకర్త తెలియజేశారు. మహాశివరాత్రి పర్వదినాన రుద్రాభిషేకం కార్యక్రమాలు చేస్తున్నామని దర్మకర్త వెల్లడించారు. కార్తీక మాసంలో పూర్ణిమ కాయ మహా రుద్రాభిషేకం, విశేష నివేశన సహస్రనామార్చన ప్రత్యేకంగా జరుపుతామని తెలిపారు. భూములు సొంత దారులే స్వాధీనంలో ఉంచుకొని ఈ కార్యక్రమాలు జరిగేలా చూస్తున్నారని అన్నారు. వారు నిర్వహించని యెడల దేవస్థానం వారు జరపవలసిన అవసరం లేదని ప్రత్యేక రిజిస్టర్ చెప్తుందని ధర్మకర్త అన్నారు. ప్రత్యేక రిజిస్టర్‌లో పొందుపరిచిన కార్యక్రమాలు వైభవంగా చేస్తూ మరింతగా కార్యక్రమాలను ఘనంగా సాంప్రదాయపదంగా చేస్తున్నామని తెలిపారు. దువ్వూరు కుటుంబం విషయంలో కొంతమంది అర్ధం లేని ఆరోపణలు చేస్తూ ఉన్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర హైకోర్టులో భూమిపై కేసు నడుస్తుందన్నారు. అదేవిధంగా స్టే ఆర్డర్ ఉన్నట్లు తెలిపారు.

# వైభవంగా వరలక్ష్మీవ్రత పర్వదిన వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలో శుక్రవారం వరలక్ష్మీవ్రత పర్వదిన వేడుకలను శుక్రవారం మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వరలక్ష్మీవ్రత కార్యక్రమాన్ని నిర్వహించుకుని వాయినాలు ఇచ్చిపుచ్చికున్నారు. పర్వదినం సందర్భంగా మండలంలోని గండిపాళెం, కృష్ణంపల్లి, అప్పసమ ద్రం, కుర్రపల్లి, దుర్గంపల్లి, అయ్యవారిపల్లి, సున్నంవారిచింతల, ఆర్లపడియ, నందిపాడు. నర్రవాడ ఆలయాలతోపాటు పట్టణంలోని సంతానలక్ష్మి, పార్వతీపరమేశ్వరాలయాలకు వ హళా భక్తులు అధికంగా చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు నిర్వహించి భక్తులకు దర్శనమిచ్చారు. సంతానలక్ష్మి అమ్మవారికి స్వర్ణ నేత్రాల బహుకరణ: స్థానిక బీసీ కాలనీ సమీపంలో వెలసి ఉన్న శ్రీసంతానలక్ష్మి అమ్మవారికి శుక్రవారం కడప జిల్లా బద్వేలు పట్టణానికి చెందిన టంగుటూరు శ్రీనివాసులు, లక్ష్మి దంపతులు అమ్మవారికి రూ.26 వేల విలువ చేసే బంగారు నేత్రాలను ఆలయ కమిటీకి శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చరణల నడుమ అందజేశారు.

# ఐ-టీడీపీ, టీఎన్‌టీయుసీ కమిటీల నియామకం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల గ్రామానికి చెందిన పొంగూరు మురళీకృష్ణ ఐ-టీడీపీగా, పోకల శ్రీనివాసులురెడ్డి టీఎన్‌టీయుసీగా నియమితులయ్యారు. దీనికి సహకరించిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులుఆనం రామనారాయణ రెడ్డికి, అనంతసాగరం మండల అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డికి, మాజీ ఎంపీటీసీ అధ్యక్షులు యోగు పెంచలయ్యకి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గువ్వల పెంచలయ్యకి, కొప్పాల నరసింహులుకి, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు ముక్కు పుల్లయ్యకి, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైభవంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని కలుగోలమ్మ దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పర్వదిన వేడుకలను మహిళ భక్తులు ప్రజలు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఈ సామూహిక శ్రీ వరలక్ష్మి వ్రతం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అమ్మవారి దేవస్థానంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్లో వైభవంగా వరలక్ష్మీ వ్రతం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** స్థానిక ధనలక్ష్మిపురం నందుగల నారాయణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఆధ్య భవన్‌లో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్కూల్ విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు ఏజీఎం రవివర్మ ప్రిన్సిపల్ నాగమణి తదితరులు పాల్గొని వరలక్ష్మి వ్రతం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. రవివర్మ మాట్లాడుతూ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో నాణ్యమైన విద్యతోపాటు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా రెసిడెన్షియల్ క్యాంపస్‌లో బాలికలు వారి తల్లిదండ్రులకు దూరంగా ఉన్నప్పటికీ తెలుగు పండగలను ఎక్కడున్నా ఆచరించాలన్న సదుద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ నాగమణి మాట్లాడుతూ.. విద్యార్థులకు పండుగ యొక్క విశిష్టత తెలియజేయడమే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించేలా వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం అర్చక స్వాములు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వరలక్ష్మి అమ్మవారిగా దర్శనమిచ్చిన కామాక్షితాయి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం పర్వదినం పురస్కరించుకొని శ్రీ కామాక్షితాయి అమ్మవారు శ్రావణ వరలక్ష్మి అమ్మవారిగా స్వర్ణభరణాలతో ప్రత్యేక పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అలంకార మండపం నందు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి ఆలయ అర్చకులు, వేద పండితులు వరలక్ష్మి వ్రతం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో వరలక్ష్మి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం గంగా కామాక్షి సమేత శ్రీ మల్లికార్జున స్వామి వార్ల నిత్య కల్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని అధిక సంఖ్యలో కళ్యాణ చదివింపులు సమర్పించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం సాయంత్రం శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి త్రాగునీరు, క్యూ లైన్, అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# పోలేరమ్మను దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం తడకలూరు గ్రామంలోని శ్రీ పోలేరమ్మ అమ్మవారిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి దర్శించుకున్నారు. పోలేరమ్మ తల్లి 9వ వార్షికోత్సవ కార్యక్రమం తడకలూరు టీడీపీ నాయకుడు జలదంకి శ్రీహరి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవి కుమార్ చౌదరి, దగదర్తి మండల పార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్చువల్ విధానం ద్వారా నేడు

# పట్టాలు పంపిణీ చేయనున్న సీఎం

- నెరవేరబుతోన్న భగత్ సింగ్ కాలనీ వాసుల చిరకాల వాంఛ
- పట్టాల పంపిణీ మహోత్సవానికి ఖరారైన ముహూర్తం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ
- 1400 పట్టాలుగాను తొలివిడతలో 650 పట్టాలు అందజేయనున్నాం
- ఎన్నికల హామీ ఇచ్చినట్లు ప్రతీ  హామీని నెరవేరుస్తున్నాం..
- తల్లికి వందనం కింద 67లక్షల మందికి 10వేల కోట్లు జమ చేసాం..
- 15వ తారీకు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం..
- డిసెంబర్ నాటికి టిడ్కో గృహాలు మంజూరు చేస్తాం..



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెండు కళ్ళుగా భావించి ముందుకు వెళుతున్నామని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక 54 డివిజన్‌లోని భగత్‌సింగ్ కాలనీలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వర్చువల్ విధానం ద్వారా పట్టాలు పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 10 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత 30, 40 సంవత్సరాలుగా భగత్ సింగ్ కాలనీలో ప్రజలు ఎటువంటి పట్టాలు లేకుండా జీవిస్తున్నారని అన్నారు. మొత్తం 1400 పట్టాలకు గాను సుమారుగా 650 పట్టాలను శనివారం అందజేయనున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన దృపత్రాలపై బ్యాంకు రుణాలు రాక చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అంతేకాకుండా చాలామందికి బ్యాంకు లోన్ తీసుకున్నట్లుగా గుర్తించారని వారందరికీ సంబంధించి 144 కోట్ల రూపాయలను జమ చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన పట్టాలను త్వరలో అందిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ పింఛన్లను 3వేల రూపాయల నుండి 4వేల రూపాయలకు పెంచడం జరిగిందని అదేవిధంగా అంగవైకల్యం కలిగిన వాళ్లకి 6వేల రూపాయలు, శాశ్వత చికిత్స పొందుతున్న వారికి రూపాయలు 15వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద 67లక్షల మందికి పదివేల కోట్ల రూపాయలు ఒకేసారి జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15 తారీకు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో తెలిపిన విధంగా మెగా డీఎస్సీ నిర్వహించమని అర్హత పొందిన వారికి త్వరలో ఉద్యోగ పత్రాలను అందించనున్నామని మంత్రి తెలియజేశారు. ప్రతి మహిళ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించే విధంగా టిడ్కో గృహాలను మంజూరు చేయనున్నామన్నారు. 430 చదరపు అడుగులు ఆ 365 చదరపు అడుగుల గృహాలను డిసెంబర్ నాటికి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం భగత్ సింగ్ కాలనీ వద్ద పలు ప్రాంతాలను సందర్శించి అవసరమైన చర్యలు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో  జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, కమిషనర్ నందన్, రెవిన్యూ డివిజనల్ అధికారి అనూష, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 53, 54వ డివిజన్ క్లస్టర్ ఇంఛార్జి జహీర్, నెల్లూరు నగర కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు జమీర్, 54వ డివిజన్ అధ్యక్షులు షాహిద్, యూనిట్ ఇన్‌ఛార్జ్ ఖాదర్ భాష, యువత అధ్యక్షులు ముస్తాక్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా - హర్ ఘర్ స్వచ్ఛత'

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్వతంత్ర్య కా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన హర్ ఘర్ తిరంగా హర్ ఘర్ స్వచ్ఛత కార్యక్రమాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో విజయవంతం చేద్దామని కమిషనర్ వై.ఓ నందన్ పిలుపునిచ్చారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో కార్యక్రమానికి సంబంధించిన వివరాలను కమిషనర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వతంత్ర దినోత్సవ సంబరాలను ప్రజలందరిని మమేకం చేస్తూ స్వచ్ఛత కార్యక్రమాలతో జరుపుకుందామని సూచించారు. స్వతంత్ర మహోత్సవాలలో భాగంగా స్వచ్ఛత కే సంగ్ క్యాంపెయిన్‌ను ఈనెల 8 నుంచి 15 వరకు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్నామని, జాతీయత, పరిశుభ్రత, పౌర బాధ్యత వంటి అంశాలపై కార్యక్రమాలను రూపొందించి పౌరులందరికీ అవగాహన కల్పించనున్నామని తెలిపారు. స్వతంత్ర ఉత్సవ సంబరాలలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రమైన వీధులను, స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించి, స్వచ్ఛ నెల్లూరు సాకారం చేసేందుకు రూపొందించిన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ రహంతు జానీ పాల్గొన్నారు.

# ప్రమాద స్థాయిలో విద్యుత్ స్తంభం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం పరమానంద ఆశ్రమం వద్ద కండలేరు వరద కాలువ లీకేజీ నీరు వెళ్లే దానికి పిల్ల కాలవను ఇరిగేషన్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కాలువ మీద సోమశిల నుంచి నెల్లూరుకు రాకపోకలు కొనసాగుతున్నాయి. ఈ మినీ బ్రిడ్జి మీద 2011లో సిమెంటు రోడ్డు ఆర్ అండ్ బి అధికారులు వేయడం జరిగినది. 2024లో వరద కాలువ లీకేజీ నీరు ఉధృతంగా ప్రవహించడంతో కోతకు గురికావడంతో గండి పడినది. దీంతో కొంతకాలం నెల్లూరు నుంచి సోమశిల వరకు రాకపోకలు నిలిచిపోయాయి. గండి పడిన చోట సమీపంలోనే ఆర్ అండ్ బి అధికారులు ప్రజలు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని రాకపోకల వరకు ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు నుంచి అధికారులు గండిపడిన మరిచిపోయారు. ఇటీవల ఓ వ్యక్తి బైక్‌లో ప్రయాణిస్తూ డైవర్షన్ వద్ద గండిపడిన చోట పడి తీవ్ర గాయాలయ్యాయి. డైవర్షన్ ప్రాంతంలో రెండు విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వాహనం విద్యుత్ స్తంభాలను ఢీకొట్టడంతో ఒక స్తంభం విరిగింది. ఈ విద్యుత్ స్తంభం ఎప్పుడు కూలుతుందో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గండి పడిన చోట రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి దినపత్రిక సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

## భక్తులకు తాంబూలాలు ఇచ్చిన ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సందర్శించారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేసిన ఎమ్మెల్యే అనంతరం ఆలయంలోని వెయ్యెన్ని నూటా పదహారు మంది మహిళా భక్తులకు ప్రశాంతిరెడ్డి తాంబూలాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

## గాజుల అలంకరణలో లక్ష్మీ అమ్మవారు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీనివాస లేఔట్‌లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ఆలయ మందిరాన్ని 60వేల గాజులతో శోభాయమానంగా అలంకరించారు. అలాగే సామూహిక కుంకుమార్చన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కుంకుమార్చనలు చేశారు. గాజుల అలంకరణలో అమ్మవారు భక్తులకు దేదీప్యమానంగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పెంద్యాల రమణయ్య నాయుడు, మన్నెం శ్యామ్ ప్రసాద్, చొప్పా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది : మంత్రి నారాయణ

- మైపాడుగేట్ వద్ద స్మార్ట్ సిటీలో ఏర్పాటుచేస్తున్న కంటైనర్లను పరిశీలించిన మంత్రి
- కంటైనర్లు తీసుకున్న మెప్మా మహిళలకు సొంత నిధి నుండి ప్రతి మహిళకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేత
- మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపిన మెప్మా మహిళలు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
- మంచి చేస్తుంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఓర్వలేక పోతుంది



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. మైపాడు గేట్ స్మార్ట్ సిటీలో ఏర్పాటుచేస్తున్న కంటైనర్లను మంత్రి నారాయణ శుక్రవారం పరిశీలించారు. కంటైనర్ స్టాల్స్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తమ ఆర్థికాభివృద్ధికి షాపులు కేటాయించి, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు సిటీలో 1000 మంది మెప్మా మహిళలకు షాపులు కేటాయించాలన్నది తమ లక్ష్యమని.. అందులో భాగంగానే తొలివిడతలో 240 షాపులు ఆమోదం తెలిపామన్నారు. 120 షాపులు ఈ నెలలోనే ప్రారంభిస్తామని.. ఒక్కో షాపు ఏర్పాటుకు నాలుగు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. మెప్మా, కార్పొరేషన్లు నుంచి 2లక్షలు సబ్సిడీ వస్తుందని, 2లక్షలు బ్యాంకు ఋణం ఇస్తుందన్నారు. షాపులు తీసుకొన్న మహిళలకు ఒక్కొక్కరికి లక్షరూపాయలు సొంతనిది నుంచి ఇస్తానన్నారు. బ్యాంకులోను లక్ష రూపాయలే ఉంటుందన్నారు. చెన్నై బర్మబజార్‌లో వ్యాపారాలను పరిశీలించేందుకు మెప్మా మహిళలను పంపించామన్నారు. ఈ ఐదేళ్లలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని ఘంటాపదంగా తెలిపారు. వెయ్యి మందికి నా కుటుంబం నుంచి లక్ష రూపాయల చొప్పున ఆర్థికసహాయం అందిస్తానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తూచా తప్పక అమలు చేస్తామని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తున్నామన్నారు. మంచి చేస్తుంటే వైఎస్సార్సీపీ ఓర్వలేకుందిని.. పనిలేక కోడిగుడ్డు మీద ఈకలుపీకుతున్నారన్నారు. నేను మాటల మంత్రిని కాదని, చేతల మంత్రిని నారాయణ తెలిపారు. ఎవరెన్ని చేసినా అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, లెక్కల వెంకరెడ్డి, నారాయణ రెడ్డి, శేషమ్మ, రత్నమ్మ, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాప్‌ల బెడదతో అంగన్‌వాడీలకు అసౌకర్యం

- ఫోన్‌లు వాపసుచేసినా స్పందించని సర్కార్
- పార్లమెంట్‌లో ప్రస్థావించిన ఎంపి వేమిరెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అమలుచేస్తున్న యాప్‌లతో అంగన్‌వాడీ కార్యకర్తలు నానా అవస్థలు పడుతుండగా లబ్దిదారులు తమకు సకాలంలో సరుకులు అందక ఇబ్బందిపడుతున్నామని వాపోతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, లబ్దిదారులు భోజన విరామసమయంలో సంయుక్తంగా ధర్నా నిర్వహించి అనంతరం సిడిపివో పి.సునీలతకు ఒక వినతిపత్రం అందజేయడంతోపాటు తమకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఫోన్‌లను వాపసు చేశారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినివర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లకు ఫేస్ యాప్‌ను రద్దుచేయాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఐసిడిఎస్ లక్ష్యం పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికఆహారం, ఆరోగ్యం, పూర్వ ప్రాధమిక విద్య అందించడమేనన్నారు. పోషణ్ ట్రాకర్‌యాప్, బాల సంజీవని యాప్ తీసుకొచ్చి లమ్దిదారులకు ఆహారాన్ని ఓటిపి ద్వారా ఇకెవైసి చేసి ఫోటోక్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇచ్చేలా నిబంధనలు విధించారన్నారు. దాంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. గతంలోలాగా సంతకాలు చేయించుకొని సరుకులు ఇచ్చే విధానాన్ని అమలు చేయాలని వారు కోరారు. సరుకులు, కోడిగ్రుడ్లు ఒక్కదపాగా సరఫరా కావడం లేదని, సరుకులు ఇచ్చే సమయంలో అంగన్‌వాడీ కార్యకర్త ఫోటో తోపాటు లబ్దిదారుల ఫోటోలు కూడా తీసి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఈ విధానం అంగన్‌వాడీ కార్యకర్తలకు పనిభారంకాగా లబ్దిదారులు వచ్చిన సమయంలో సర్వర్ పనిచేయకపోవడం, నెట్ సిగ్నల్స్ అందుబాటులో ఉండకపోవడంతో లబ్దిదారులు వెనుదిరిగి మళ్ళీమళ్ళీ రావాల్సి వస్తోంది. ఈ అసౌకర్యాలయవలన అంగన్‌వాడీ కార్యకర్తలు విసిగివేసారిపోతున్నారు. మానసికవేదనకు గురవుతున్నామంటున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు 2020లో సెల్‌ఫోన్లు ఇచ్చారని, దాదాపు90శాతం అవి చెడిపోయాయన్నారు. యాప్‌లకు కావాల్సిన నెట్‌స్పీడ్ ఇవ్వలేదని, ఈ విషయమై ఎలాంటి శిక్షణలు ఇవ్వలేదని, గ్రామాల్లో, మారుమూలప్రాంతాల్లో ఫోన్‌లకు సిగ్నల్స్ సక్రమంగా ఉండడం లేదని, కానీ ఆన్‌లైన్‌లో నమోదైతేనే సరుకులు ఇవ్వాలంటే ఇబ్బందికరంగా ఉందని వారంతా వాపోతున్నారు. తాము సరుకులకు వెళ్ళిన సమయంలో తమ ఫోటోలు తీసినా ఆన్‌లైన్‌లో నమోదుకానందున తాము మళ్ళీమళ్ళీ తిరగాల్సి వసైఉందని, పాతవిధానమే తమకు అనుకూలంగా ఉంటుందని లబ్దిదారులు పేర్కొన్నారు. ఈవిధానం వలన ప్రీస్కూల్స్ దెబ్బతింటున్నాయని, పిల్లల సంఖ్య తగ్గేపరిస్థితి ఏర్పడిందని అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. లబ్దిదారులు గతంలోలాగా సంతకాలు చేయించుకొని సరుకులు ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయించాలని కోరుతున్నారు. ఈసమస్యలను ప్రభుత్వం పరిశీలించి ఈ విధానం రద్దు చేయాలని, లేదా ఆన్‌లైన్ సిగ్నల్స్‌సిస్టం బలోపేతం చేయాలని, కొత్త సెల్‌ఫోన్లు ఇవ్వాలని వారు కోరారు.



## పార్లమెంట్‌లో ప్రస్థావించిన ఎంపి వేమిరెడ్డి

కాగా పోషణ్2 కార్యక్రమం, అంగన్‌వాడీల్లో ఫైస్‌ట్రాకింగ్ గురించి పార్లమెంటులో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రస్థావించారు. ఈ విధానం అమలుచేస్తున్నారా, పోషణ్‌ట్రాక్‌లో ఉన్న ఇబ్బందులు, గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్‌సమస్యలు, యాప్‌ఆధారిత అంశాలతో అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ఆయన ప్రశ్నించారు. ఈసందర్భంగా కేంద్ర శిశుసంక్షేమశాఖ మంత్రి సావిత్రీతాకూర్ సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమం అమలు, విధానాలు, తద్వారా ఎలాంటి లోపాలు లేకుండా చూడడం తదితర అంశాలను గురించి సమాధానమిచ్చారే తప్ప ఫోన్‌లతో ఎదురవుతున్న సమస్యలగురించి వివరించలేదు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు గతంలో ఇచ్చిన ఫోన్‌లు సక్రమంగా పనిచేయకపోవడం, ఆన్‌లైన్ సిగ్నల్స్ సక్రమంగా ఉండకపోవడంతో వారి ఫోన్లను వాపసు చేసి వారంకావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంకా స్పందించలేదు. మరి ఎప్పటికి స్పందిస్తారో, ఎలా సరిచేస్తారో చూడాల్సి ఉంది.

# నగరంపై పట్టు బిగించిన మంత్రి నారాయణ

- పార్కుల ఆధునీకరణ పనులను పరిశీలించిన మంత్రి
- పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి
- చిల్డ్రన్స్ పార్క్‌లో 25లక్షలతో ఏర్పాటు చేసిన ప్లే ఎక్విప్మెంట్ను ప్రారంభించిన మంత్రి నారాయణ
- ప్రభుత్వానికి చెందిన సెంటు భూమిని కూడా అన్యాక్రాంతం కానివ్వం
- చిల్డ్రన్స్ పార్క్ న్యూ మోడల్ పార్కుగా తీర్చిదిద్దుతాం
- ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి ధ్యేయంగా నెల్లూరులో మంత్రి నారాయణ పట్టు బిగించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. మొదటగా బోడిగాడి తోట, బంగ్లాతోట, బలభవన్, రేబాల వీధి, ఎన్టీఆర్ నగర్ వాటర్ ట్యాంక్, మూడు జెండాల సెంటర్ ,ఎంఎస్ఎం పార్కుల ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్లను దిశా నిర్దేశం చేసి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చిల్డ్రన్స్ పార్కులో 25 లక్షలతో ఏర్పాటు చేసిన ప్లే ఎక్విప్మెంట్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. ముందుగా ఆయనకు రాష్ట్ర నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. చిల్డ్రన్స్ పార్క్‌లో పర్యటించారు. భారీ ప్లే ఎక్విప్ మెంట్ ఏర్పాటు చేసిన మంత్రికి చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన మాటప్రకారం 25 లక్షలతో ప్లే ఎక్విప్ మెంట్ ఏర్పాటు చేశామని, నగరంలోని 54 డివిజన్ లలో పార్కుల అభివృద్ధిని కన్సల్టన్సీకి అప్పచెబుతానాని తెలిపారు. మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయమని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అన్ని పార్కులను సుందరీకరిస్తామని, చిల్డ్రన్స్ పార్కును మోడల్ పార్కుగా తీర్చిదిద్దుతామన్నారు. లే అవుట్ లలో ప్రభుత్వానికి చెందిన సెంటు భూమిని కూడా అన్యాక్రాంతం కానివ్వంమని తెలిపారు. గతప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తామని, సిటీ, రూరల్‌లో మేము చెప్పిన ప్రతీ మాటని నిలబెట్టుకొంటామన్నారు. అనంతరం కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి చొరవతో సీటీ, రూరల్ నియోజక వర్గాల్లో అభివృద్ధి పరుగులు తీస్తోందిని, వీఆర్ హైస్కూల్ అడ్మిషన్లు పారదర్శకంగా చేసారన్నారు..రాష్ట్రంలోనే మోడల్ స్కూల్‌గా నిలబెట్టారని హర్షం వ్యక్తం చేశారు. కొంతమంది కావాలని విమర్శలు చేస్తున్నారని, వాటిగురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. వాస్తవాలు ప్రజలకు తెలుసన్నారు. పార్కుల స్థలాలు అ న్యాక్రాంతం కాకుండా చేసిన ఘనత మంత్రి నారాయణకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇంచార్జిలు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.